# చిట్టి కథ

- జెన్



## కల

హెలికాప్టర్
ఎక్కాలన్న
ఆ పేదవాడి కల
నిజమైంది.
ఆకాశ మార్గంలో
అతని గుండెను
తరలించారు.



## హాస్పిటల్

ఒక ఓపెన్ హార్ట్ సర్జరీ.
ఒక రోబోటిక్ సర్జరీ.
ఒక ట్రాన్స్‌ప్లాంటేషన్.
వారం రోజుల ఐసీయూ.
ఆ తర్వాతే అతడిని
చావనిచ్చారు..
డాక్టర్లు!



## స్వీట్‌బాక్స్

‘ఈ మిఠాయిలను
చీమలు రానిచోట
జాగ్రత్తగా దాచు బిడ్డా’
స్వీట్ బాక్స్
చేతికిచ్చింది తల్లి.
పొట్టలో భద్రపరిచాడు
కొడుకు.



## వరుడు.2

‘పెళ్లి తర్వాత
నీ పేరు మార్చుకోవాల్సిందే’
పట్టుబట్టాడు వరుడు.
దీంతో..
వెడ్డింగ్ కార్డ్ మీద
వరుడి పేరునే
మార్చేసింది వధువు.



## త్రికోణం

ఒక ఆనందం.
ఒక విషాదం.
నా బెస్ట్‌ఫ్రెండ్
ప్రేమ సక్సెస్ అయ్యింది.
ఆమెకు ప్రపోజ్ చేసినవాడు
నేను ప్రేమిస్తున్నవాడు.